ఎస్ఐ సత్యనారాయణ ను అభినందించిన జిల్లా ఎస్పీ దీపికా పాటిల్

విశాలాంధ్ర-బొబ్బిలి: సార్వత్రిక ఎన్నికల్లో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఎస్సై చదలవాడ సత్యనారాయణకు జిల్లా ఎస్పీ దీపికా పాటిల్ చేతులమీదగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఎస్సై సత్య నారాయణను ఎస్పీ దీపికాపాటిల్ అభినందించి ప్రశంసాపత్రం అందజేశారు. ఎస్ఐ చదలవాడకు పోలీస్ సిబ్బంది, పట్టణ, మండల ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు సత్యనారాయణకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

మంత్రులిద్దరికీ అభినందనలు జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం: ఉమ్మడి జిల్లా నుంచి ఎన్నికై, మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన కొండపల్లి శ్రీనివాస్, గుమ్మడి సంధ్యారాణికి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ., సెర్ప్, ఎన్.ఆర్.ఐ. వ్యవహారాల శాఖ మంత్రిగా కొండపల్లి శ్రీనివాస్, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖామంత్రిగా గుమ్మడి సంధ్యారాణి గురువారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, జెడ్పీ చైర్మన్ ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. మంత్రులిద్దరూ ఉమ్మడి జిల్లా అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిషత్ తరఫున మంత్రులకు సంపూర్ణ సహకారం అందిస్తామని, వారు కూడా జిల్లా ప్రజా పరిషత్ అభివృద్ధికి తమవంతు సహాయ, సహకారాలను అందించాలని ఆ ప్రకటనలో కోరారు. జిల్లాను అన్ని విధాల అభివృద్ధిపథాన నడిపించడానికి, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రజా ప్రతినిధులంతా ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని జెడ్పీ చైర్మన్ పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి ని కలిసిన చీపురుపల్లి జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ విసినిగిరి

విశాలాంధ్ర-చీపురుపల్లి : తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని జనసేన పార్టీ చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు గౌరవపూర్వకంగా కలిసి కృతజ్ఞత అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా చీపురుపల్లి అసెంబ్లీ అభ్యర్థిగా కిమిడి కళా వెంకట్రావును భారీ మెజార్టీతో గెలిపించినందుకు కృషి చేసిన జనసేన పార్టీ కార్యకర్తలకు నాయకులకు చంద్రబాబు అభినందనలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చీపురుపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ విసినిగిరి శ్రీనివాసరావునీ ఆశీర్వదిస్తూ అభినందించారు. నియోజకవర్గంలో గల సమస్యల పట్ల ప్రజల తరఫున తెలుగుదేశం పార్టీ బిజెపితో కలసి పరిష్కారానికి కృషి చేయాలని చంద్రబాబు నాయుడు సూచించినట్లు విసిరిగిరి తెలిపారు.

మెంటాడ పీహెచ్‌సీని డిఎంహెచ్‌ఓ భాస్కర్ రావు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-మెంటాడ: మెంటాడ మండలంలోనిమండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పిట్టాడ పంచాయతీలో గురువారం ఉదయం జిల్లా డీఎం అండ్ హెచ్ ఓ భాస్కర్ రావు బీసిజీ టీకా కార్యక్రమాన్ని అకస్మాత్తుగా పరిశీలించారు. అనంతరం అక్కడ జరుగుతున్న బీసీజీ వ్యాక్సిన్ ప్రక్రియను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎటువంటి దుష్పరిణామాలు ఉండవని తెలిపారు. అంతేకాకుండా ఈ టీకా వేయించుకోవడం వలన భవిష్యత్తులో టీబీ వ్యాధి రాకుండా నివారించవచ్చునని తెలియజేశారు. బీసీజీ టీకా ఆరోగ్యానికి ఉపయోగపడుతుందని డి ఎం అండ్ హెచ్ ఓ భాస్కరరావు తెలిపారు. వ్యాక్సిన్ పై విస్తృత ప్రచారం అవసరమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లోకప్రియ డాక్టర్ కల్పన సిహెచ్ఓ సత్యనారాయణ ఏఎన్ఎం ఆశా వర్కర్లు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

శాస్త్ర సాంకేతిక రంగాల్లో విద్యార్థులు అభివృద్ధి చెందాలి

జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమకుమార్

విజయనగరం- విజయనగరం: జిల్లాలో గల అటల్ టింకరింగ్ ల్యాబ్లు విజయ వంతం గా నిర్వహిం చాలి అని జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీ ఎస్.ప్రేమ కుమార్ తెలియజేశారు. జిల్లాలో గల 42 అటల్ టింకరింగ్ లేబ్ ల ప్రధానోపాధ్యాయులు ల్యాబ్ నోడల్ టీచర్స్‌లను ఉద్దేశించి మాట్లాడుతూ, లాబ్స్ పనితనాన్ని నిర్ధారించడానికి 13 ఇండికేటర్స్ ఇవ్వడం జరిగింది. సూచికల ఆధారంగా ల్యాబ్ పనితనానికి రేటింగ్ ఇస్తూ పాయింట్లు ఇవ్వడం జరుగుతుంది. 13 సూచికలు విజయవంతముగా అమలు చేసిన పాఠశాల ల్యాబ్‌కు ఐదు పాయింట్లు ఇవ్వడం జరుగుతుంది. రానున్న రోజులలో ప్రతినెల జిల్లా కలెక్టర్ వారి సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించబడును మరియు ల్యాబ్ ప్రధాన ఉపాధ్యాయులు , ల్యాబ్ నోడల్ టీచర్ ఈ పదమూడు ఇండికేటర్స్ దృష్టిలో ఉంచుకొని విజయవంతంగా ల్యాబ్ నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గా వి.రమేష్ వ్యవహరించారు. జిల్లా సైన్స్ అధికారి ఎం కృష్ణారావు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలపై మహిళలకు అవగాహన అవసరం

ఇంచార్జ్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రత్యూష

విశాలాంధ్ర-గరివిడి: ప్రతీ ఒక్కరూ బ్యాంకింగ్ సేవల వ్యవస్థ డిపాజిట్ ఖతాల గురించి పూర్తిగా మహిళలకు అవగాహన అవసరం అని ఈ సేవలు ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలని ఇంచార్జ్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రత్యూష కోరారు. స్థానిక మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో రిజర్వ్‌బ్యాంక్ అఫ్ ఇండియా, డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ కు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరొక ముఖ్యఅతిథి డిఆర్డిఏ ఏపిడి కె.సావిత్రి మాట్లాడుతూ బ్యాంకింగ్ గురించి సైబర్ నేరాల గురించి సంస్థ సభ్యులు చక్కగా వివరించాలని ప్రజలంతా ఏ విధమైన మోసాలకు గురికాకుండా సంబంధిత బ్యాంకులలో అడిగి అవగాహన పొందాలన్నారు. కార్యక్రమంలో ఏపీజీవీబీ గరివిడి బ్యాంకు మేనేజర్, డిఆర్డిఏ డీపీఎం ఎల్ హెచ్ రాజకుమార్, గరివిడి ఏరియా కోఆర్డినేటర్ బంగారమ్మ, ఏపిఎం పద్మ, రిసోర్స్ పర్సన్ ఫణికుమార్, ట్రైనర్లు సూరిబాబు, సాయిబాబా, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్షా ఫలితాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి: అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా నీట్ పరీక్షా ఫలితాలలో జరిగిన అవకతవకలపై సిటింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్. నాగభూషణం మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన నీటి పరీక్ష ఫలితాలలో దేశవ్యాప్తంగా 67 మంది విద్యార్థులకు 720 మార్కులకు 720 రావడం అందులో ఆ ఆరుగురు విద్యార్థులు హర్యానాలోని ఒకే సెంటర్ కి సంబంధించిన వారు కావడం అనేక అనుమానాలు కలిగిస్తున్నదని, తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు .రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షని రద్దు చేయాలని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు చెప్తున్నా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వేలాదిమంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవు తున్నారన్నారని ఇటువంటి తప్పుడు కార్యక్రమాల వల్ల బడుగు బలహీన విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే అవకాశాలు చాలా ఎక్కువ ఉన్నాయి అని . ఈ విద్యా సంవత్సరం ఎన్టిఏ విడుదల చేసిన పరీక్షా ఫలితాలపై , పేపర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ ,ప్రవీణ్ ,వంశీ సత్యనారాయణ తదితర విద్యార్థులు పాల్గొన్నారు

హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష, జరిమాన

జిల్లా ఎస్పీ దీపిక

విశాలాంధ్ర-డెంకాడ: డెంకాడ పోలీసుస్టేషనులో 2020సం.లో నమోదైన హత్య కేసులో నిందితుడు బొల్లు వెంకటరావుకు యావజ్జీవ కారాగార శిక్ష మరియు రూ. 2000/-ల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయాధికారి (ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్సెషన్స్ జడ్జి) వారు జూన్ 19న తీర్పు వెల్లడించినట్లుగా జిల్లా ఎస్పీ ఎం. దీపిక జూన్ 20న తెలిపారు. వివరాల్లోకి వెళ్ళితే.. తే. 14-12-2020 దిన డెంకాడ మండలం సింగవరం గ్రామంకు చెందిన బావనసురేష్ అనే వ్యక్తిని బావ అయిన బొల్లు వెంకటరావు అనే వ్యక్తి కుటుంబ తగాదాల నేపథ్యంలో గ్యాస్ సిలిండరుతో బలంగా కొట్టడం వలన తీవ్రమైన రక్త గాయాలై, విశాఖపట్నం కే.జి.హెచ్.లో చికిత్స పొందుతూ తే.08-12-2000 దిన మరణించి నట్లుగా మృతుడి అమ్మమ్మ అయిన బొల్లు అమ్మాజీ డెంకాడ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయడంతో డెంకాడ పోలీసు స్టేషను అప్పటి ఎస్ఐ సాగర్ బాబు కేసు నమోదు చేయగా, అప్పటి భోగాపురం సిఐ సి హెచ్.శ్రీధర్ కేసులో దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి, న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ చేపట్టిన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కోర్టు వారు సాక్షులను విచారించి, నిందితుడిపై నేరం రుజువు కావడంతో బొల్లు వెంకటరావు (32 సం.లు)కు యావజ్జీవ కారాగార శిక్ష, రూ.2000/-ల జరిమానా, జరిమానా చెల్లించన యెడల మరో నెల రోజులు జైలుశిక్ష అనుభవించాలని జిల్లా ప్రధాన కోర్టు న్యాయాధికారి శ్రీ బి. కళ్యాణ చక్రవర్తి గారు తీర్పు వెల్లడించారన్నారు. ఈ కేసులో పోలీసు వారి తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటరు డా. రఘురాం గారు వాదనలు వినిపించగా, భోగాపురం సర్కిల్ ఇన్స్పెక్టరు బివి వెంకటేశ్వరరావు, డెంకాడ ఎస్ఐ ఎం. కృష్ణమూర్తి ప్రాసిక్యూషన్ పర్యవేక్షించగా, కోర్టు కానిస్టేబులు శ్రీనివాసరావు, కోర్టు లైజన్ ఆఫీసరు విజయ కుమార్ సాక్షులను ప్రవేశ పెట్టుటలో సహకారాన్ని అందించారని జిల్లా ఎస్పీ ఎం. దీపిక తెలిపారు. నిందితుడికి శిక్ష విధింపబడుటలో క్రియాశీలకంగా పని చేసిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎం. దీపిక అభినందించారు.

చేయూత డబ్బులు రానట్లేనా..!

- ఆందోళన చెందుతున్న లబ్ధిదారులు

- సమాధానం చెప్పలేకపోతున్న అధికారులు

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలలో చేయూత పథకం ఒకటి. 45ఏళ్ళ లోపు వయసు కలిగిన మహిళలకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు చేయూత పథకాన్ని నాటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్ ప్రవేశపెట్టారు. ఈ పథకం కింద మహిళ బ్యాంకు ఖాతాలో 18,700లను జమ చేసేవారు. అమలులో భాగంగా ఈనెలలో చేయూత డబ్బులు మహిళలఖాతాలలో పడాల్సి ఉంది. ఇందుకు సంభందించి ఎన్నికలకు ముందుగా ఈనెల 7 నాటి ముఖ్యమంత్రి బటన్ కూడా నొక్కి నిదులు మంజూరును ప్రారంభించారు. కానీ ఇప్పటి వరకు అనేకమందికి డబ్బులు తమ ఖాతాలలో పడకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. తమకు డబ్బులు పడలేదని గురువారం మండల కేంద్రమైన జామిలోని సచివాలయంకు వచ్చి పలువురు మహిళలు ఆందోళన వ్యక్తం చేసారు. నగదుకోసం సచివాలయ సిబ్బందికూడా సమాధానం చెప్పలేకపోతున్నారు. వాస్తవానికి గత ప్రభుత్వం ప్రత్యేక సాఫ్ట్‌వేర్, యాప్‌ల ద్వారా వివిద పథకాల లావాదేవీలను నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం మారిన అనంతరం గత ప్రభుత్వ సాఫ్ట్‌వేర్, యాప్‌లను పూర్తిగా రద్దు చేసింది. దీంతో గత ప్రభుత్వ పథకాల జాబితాలు కనిపించకుండా మాయమైపోయాయి. కొత్త ప్రభుత్వం చేయూత డబ్బులు ఇచ్చే అవకాశం లేనందున ఈడబ్బులపై ఆశలు వదులుకోవాల్సిందేనని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతులకు వరి విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-దత్తిరాజేరు: మండల పరిధిలో గల పెదమానాపురం గ్రామంలో జెడ్పిటిసి రైతు రాజేశ్వరి, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు గేదెల మంగవేణి చేతులమీదుగా రైతు భరోసా కేంద్రం వద్ద గురువారం రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా ఖరీఫ్ కు కావలసిన వరి విత్తనాలు ఉన్నాయని తెలియజేశారు. వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌటివాడ దాసు, గాడి అప్పలనాయుడు, గొర్లె కృష్ణ, గంటా తులసినాయుడు, టిడిపి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఎంపీ శ్రీభరత్ ని సన్మానించిన టీడీపీ ఎస్.కోట మండల అధ్యక్షుడు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ ని తెలుగుదేశం పార్టీ ఎస్.కోట మండల అధ్యక్షుడు జీఎస్ నాయుడు దుశ్శాలువాతో గురు వారం సన్మానించారు. విశాఖలో ఎంపీ భరత్ ని కలుసుకున్న అనంతరం జీఎస్ నాయుడు మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా అత్యధిక ఓట్ల మెజార్టీ సాధించి దేశంలోనే రెండవ స్థానంలో నిలిచారని స్పష్టం చేశారు. అలాగే భారతదేశంలో పార్లమెంట్ వ్యవస్థ ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో అత్యధిక మెజార్టీతో గెలిచిన విశాఖ పార్లమెంట్ అభ్యర్థిగా శ్రీభరత్ చరిత్ర సృష్టించారని కొనియాడారు. జీఎస్ నాయుడు వెంట పోతనాపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షుడు కూనిరెడ్డి శ్రీరామమూర్తి ఉన్నారు.

రీ సర్వే బుట్టదాఖలేనా!

భూములను రీ సర్వే చేస్తున్న సర్వే బృందం (ఫైల్‌ఫోటో)

అయోమయంలో రెవెన్యూ అధికారులు

రీసర్వేలో తప్పులు తడకలున్నాయని ఆరోపణలు

ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూపులు

విశాలాంధ్ర-జామి: గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రత్యేక దృష్టి సారించి అమలుచేసిన రాష్ట్రంలో భూముల రీసర్వే విదానం త్వరలో రద్దు కాబో తుందా..? ఈ సర్వేలో అనేక తప్పులు ఉన్నాయనే ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో నూతన టీడీపీ ప్రభుత్వం ఈ రీసర్వేను రద్దుచేసి గతంలో 2020లో ఉన్న విధానాన్నే తిరిగి అమలుచేస్తారా..? అనే ప్రశ్నలు ప్రస్తుతం రాష్ట్రంలోని రైతులను, రెవెన్యూ శాఖ అధికారులను కుదిపేస్తున్నాయి.. అసలు రీసర్వేపై అంతగా ఇష్టం చూపని చంద్రబాబునాయుడు సర్కార్ రీసర్వేను రద్దుచేస్తారనే వాఖ్యలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇలా అయితే ఎంతో కష్టపడి తయారుచేసిన సర్వే నివేదికలన్నీ బుట్టదాఖలవుతాయని రెవెన్యూ సిబ్బంది చెబుతున్నారు. రాష్ట్రంలో రీసర్వేను అత్యంత పకడ్బందీగా, అత్యంత వేగవంతంగా నిర్వహించారు. సర్వే సమయంలో అనేక తప్పులొచ్చిన మాట వాస్తవమేనని సర్వే అధికారులు, సిబ్బంది అంగీకరిస్తున్నారు. సర్వేను అనుసరించి ఆన్‌లైన్ ప్రక్రియను కూడా పూర్తి చేసారు. దీంతో ఆన్‌లైన్‌లో తనకు తక్కువగా భూమి చూపించారంటూ అనేకమంది రైతులు ఫిర్యాదు చేసారు. ప్రస్తుతం అటువంటి ఫిర్యాదులు పరిష్కార దశలో ఉన్నాయి.

ఇక జామి మండలంలోని రీసర్వే విషయానికి వస్తే మండలంలో మొదటవిడతలో 5 గ్రామాలను రీసర్వే చేసారు. వాటిలో శిరికిపాలెం, కిర్ల, జి.సింగవరం, కుమరాం, లొట్లపల్లి గ్రామాలు ఉన్నాయి. ఇక రెండో విడతలో 9గ్రామాలను రీసర్వే చేసారు. వాటిలో సోమయాజులపాలెం, శాసనాపల్లి, వెన్న, జన్నివలస, విసినిగిరి, లక్ష్మీపురం, జాగరం పావాడ, చింతాడ గ్రామాలు ఉన్నాయి. ఇక మూడవ విడతలో జెడివలస, తానవరం, గొడుకొమ్ము, మామిడిపల్లి సర్వే పూర్తికాగా అట్టాడ, కలగాడ గ్రామాలలో సర్వే పూర్తి కావొచ్చింది, ఇక ఎంకెవలస, అర్‌బిపురం, భీమసింగి, జామి, తాండ్రంగి గ్రామాలు రీసర్వేకు నోచుకోలేదు. రీసర్వేకు ప్రతీ గ్రామానికి సచివాలయ గ్రామ సర్వేయర్‌తోపాటు మండల సర్వేయర్, అలాగే రీసర్వేకు ప్రత్యేకంగా నియమించిన డిఐఓఎస్ తదితర సర్వే బృందంతో పాటు పలువురు సర్వేయర్‌లతో ప్రత్యేక బృందాన్ని స్థానిక అధికారులు నియమించారు. అంతా పూర్తి అయిన అనంతరం రీసర్వేను ప్రస్తుత ప్రభుత్వం రద్దుచేస్తుందనే వార్తలు రావడంతో అందరూ నిరాశ చెందుతున్నారు. ఇక రైతులనుంచి సైతం రీసర్వేపై విమర్శలు రావడంతో రీసర్వే రద్దుచేసి 2020లో ఉన్న రికార్డులను తిరిగి అమలులోకి తీసుకువస్తారని వార్తలు సైతం జోరుగా వినిపిస్తున్నాయి

వీధుల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల నిరంతర పర్యవేక్షణ ఉండాలి

నగరపాలక సంస్థ కమిషనర్ ఎంఎం నాయుడు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : వీధులలో పారిశుధ్య నిర్వహణ పట్ల నిరంతర పర్యవేక్షణ ఉంచాలని శానిటరీ ఇన్స్పెక్టర్లకు, కార్యదర్శులకు నగర పాలక సంస్థ కమిషనర్ ఎంఎం నాయుడు ఆదేశించారు. ఈరోజు ఉదయం స్థానిక 11వ డివిజన్లో పారిశుధ్య నిర్వహణ పట్ల క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గోషాసుపత్రి,అశోక్ నగర్, బూడి వీధి తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో సంబంధిత పారిశుధ్య పర్యవేక్షకుని పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పశువుల వ్యర్థాలను కాలువలోకి జార వేయుట వల్ల క్రిమి కీటకాలు పెరుగుతున్న విషయాన్ని గమనించాలన్నారు. వీధులలో ఉన్న చిన్న చిన్న దుకాణాల పరిసర ప్రాంతాలలో వ్యర్థాలు ఎక్కువగా ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. డస్ట్‌బిన్లు తప్పనిసరిగా వినియోగించుకోవాలని దుకాణ దారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర వీధుల పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు. ముఖ్యంగా పారిశుధ్య సిబ్బంది, కార్యదర్శులు పారిశుధ్య నిర్వహణ పట్ల నిరంతర దృష్టి కేంద్రీకరించాలన్నారు. ప్రజలలో మరింత చైతన్యం తీసుకొచ్చి చెత్తాచెదారాలు బహిరంగంగా పడవేయకుండా చూడాలన్నారు. చెత్తబుట్టలు వినియోగించుకునేలా అవగాహన పెంచాలన్నారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ను కలిసిన ఎస్.కోట జనసేన నాయకులు

విశాలాంధ్ర-శృంగవరపు కోట: టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుని ఎస్.కోట నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు, కొత్తవలస మండల జనసేన నాయకులు మల్లువలస శ్రీను తదితరులు గాజువాక టీడీపీ పార్టీ కార్యాలయంలో గురువారం కలసి అభినందించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు సన్యాసినాయుడు తదితరులు స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ నిలుపుదల చేయించటంతో పాటు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పోలవరం పూర్తికి, ఎస్.కోట నియోజకవర్గాన్ని విశాఖ జిల్లాలో విలీనం చేయుట గురించి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుతో చర్చించారు.

మంత్రి కొండపల్లికి ఎమ్మెల్యే అదితి శుభాకాంక్షలు

విశాలాంధ్ర -విజయనగరం అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ, మధ్య, చిన్న తరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖల మంత్రిగా కొండపల్లి శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా విజయ నగరం శాసనసభ్యులు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు శుభాకాంక్షలు తెలిపారు.

గోవిందపురంలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-పూసపాటిరేగ: మండలం గోవిందపురం గ్రామంలో గురువారం జనసేన పార్టీ మండల నాయకుడు గోవిందపురం ఉపసర్పంచ్ బాల అప్పలరాజు జన్మదినోత్సవం సందర్భంగా విజయనగరం యూత్ ఫౌండేషన్, గ్రామ యువత సంయుక్తంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా బాల అప్పలరాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పుట్టినరోజు వేడుకలకు రక్తదాన శిబిరం పెట్టడం సమాజానికి తన వంతు బాధ్యతగా అలవాటు చేసుకున్నాను అన్నారు. జిల్లాలో రక్త నిల్వలు కొరత కారణంగా ఈ శిభిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరం ద్వారా విజయ రక్త నిధి కేంద్రానికి 93 యూనిట్ల రక్తాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామంలో ఉన్న యువతీ యువకులు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ స్కూల్లో స్టేషనరీ విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ యొక్క కార్యక్రమంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ ఇలాహూష్, అశోక్, మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం తో సమానమని, 18 సంవత్సరాలు నిండిన అందరూ రక్తదానం చేయొచ్చని తెలిపారు. ఈ రక్తదాన శిబిరం తో 52 సార్లు రక్త నిధి శిబిరాలు నిర్వహించామన్నారు. విజయనగరం యూత్ ఫౌండేషన్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యవర్గ సభ్యులు చీపుర్ల.సాయి , రాయల్ క్యాబ్స్ శరత్, రఘు, రాము ,పి .రఘు, విజయ బ్యాంక్ మేనేజర్ శివ, సీతారాం, శ్రీను, గోవిందపురం గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కొండపల్లి కి ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-వేపాడ/శృంగవరపుకోట:అమరావతిలో గల సచివాలయంలో కొండపల్లి శ్రీనివాస్ చిన్నతరహా పరిశ్రమలు సేర్పు ఎన్నారై వ్యవహారాల శాఖా మంత్రిగా గురువారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శృంగవరపు కోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సెక్రటరియేట్ 2వ బ్లాక్ లోని తన ఛాంబర్ లో అధికారులు తన కుటుంబ సభ్యులు సమక్షంలో బాధ్యతలు చేపట్టగా ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. అలాగే పలువురు ప్రముఖులు ఉన్నతాధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భం గా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. చిన్నతరహా పరిశ్రమలు సేర్పు ఎన్నారై వ్యవహారాల శాఖా మంత్రి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అతిధి గజపతిరాజు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 2
విజయనగరం
శుక్రవారం 21, జూన్ 2024

గరివిడి డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవం

విశాలాంధ్ర-గరివిడి: అంతర్జాతీయ యోగ దినోత్సవం సంధర్భంగా గురువారం గరివిడి, చీపురుపల్లి వాకర్ మెంబర్స్ గరివిడి డిగ్రీ కళాశాలలో వివిధ ఆసనాలతో యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రోజూ నడకతో పాటు ఆసనాలు వేయటం వలన శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.అనేక రకాలైన శారీరక రుగ్మతల నుండి కాపాడుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పివి రామయ్య,గరివిడి ఎంపీటీసీ సభ్యులు వెంకటరావు,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేహానికి, దేశానికి యోగ లాభదాయకం

ఎస్ట్ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు

విశాలాంధ్ర-విజయనగరం: ప్రపంచ యోగా దినోత్సవం అన్ని దేశాల్లో జరుపుకోవడం యోగా పుట్టిన భారతదేశానికి గర్వకారణమని ఎస్ట్ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు అన్నారు. ఆరోగ్యానికి బాటలువేసే సహజమార్గమైన యోగాని జనబాహుళ్యంలోకి ప్రాచుర్యంలోకి తీసుకు రావడం, అవగాహన కలిగించి ఆచరణ మార్గం పట్టించడం దేహానికి, దేశానికి లాభదాయకమన్నారు. సిఎంఆర్ ఆధ్వర్యంలో జరిగిన ఒక పరిశోధన ప్రకారం దేశంలో చక్కెర వ్యాధి, రక్తపోటు, స్థూలకాయం జీవన శైలివ్యాధులు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయనీ, రానున్న ఐదేళ్ళలో 13 కోట్ల మంది కొత్తగా చక్కెర వ్యాధి బారినపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. మన దేశం వ్యాధికి ప్రపంచ రాజధానిగా తయారైందనీ వెంటనే మేలుకుంటే ప్రమాద తీవ్రత తగ్గించొచ్చని తెలిపారు. వ్యాధిని నివా రించే దిశగా చర్యలు లేకపోతే దేశం ఆరు లక్షల కోట్లు రూపాయల నష్టం భరించాల్సి వస్తుందన్నారు. వ్యక్తులకు, కుటుంబాలకు జరిగే నష్టం కూడా ఎక్కువేనన్నారు. ఈ వ్యాధులకు తప్పుడు జీవన శైలి, అనారోగ్యం కలిగించే ఆహారం, శరీరం కదిలించని వైఖరి, మానసిక వత్తిడి కారణ మన్నారు. జంక్ ఫుడ్ కి దూరంగా ఉండి సాంప్రదాయక ఆహారానికి పెద్దపీట వెయ్యాల్సి వుందన్నారు. శరీరాన్ని కదిలించాలనీ, అది ఉదయపు నడక కావొచ్చు, సాయంత్రపు నడక కావొచ్చు, శారీరక శ్రమ కలిగించే పనులు కావొచ్చు, యోగా లాంటి క్రమపద్ధతి ఉండే ఎక్సర్ సైజులు కావొచ్చు. మొత్తానికి రోజంతా చురుకుగా ఉండాలన్నారు. సూర్య నమస్కారాలు, వివిధ ఆసనాలు వెయ్యడంవల్ల శరీరానికి ఫ్లెక్సిబిలిటీ పెరుగుతుందని తెలిపారు. ధ్యానం వల్ల ఏకాగ్రత పెరగడం, మానసిక వత్తిడి తగ్గడం కుదురుతుందనీ ,ఏ ఖర్చులేని ఈ విధానాల్ని రోజుకి అరగంట పాటిస్తే ఆరోగ్యం బాగుం టుందన్నారు..ప్రభుత్వం, పౌర సమాజం. మీడియా వీటిని ప్రోత్సహించాలి.స్కూల్ దశ నుండే మంచి జీవన శైలి అలవడితే దేహానికీ,దేశానికీ లాభమని తెలిపారు.

మంత్రి కొండపల్లి శ్రీనివాసులకు బిజెపి నాయకుల శుభాకాంక్షలు

విశాలాంధ్ర-చీపురుపల్లి : సచివాలయంలోని ఐదో బ్లాకులో గురువారం ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలు వ్యవహారాలు శాఖ మంత్రి గా గురువారం బాధ్యతలు చేపడుతున్న గజపతినగరం శాసనసభ్యులు కొండపల్లి శ్రీనివాస్‌నీ విజయనగరం జిల్లా గజపతినగరం చీపురుపల్లి నియోజక వర్గాల బీజేపీ నాయకులు మన్నెపూరి శ్రీనివాసరావు సరిది దుర్గాప్రసాద్ కలిసి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గజపతినగరం అసెంబ్లీ కన్వినర్ సరిది దుర్గాప్రసాద్, చీపురుపల్లి అసెంబ్లీ కో కన్వినర్ మన్నెపూరి శ్రీనివాసరావు లను అభినందించారు. నియోజకవర్గాలలో గల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలను అర్హులైన లబ్దిదారులకు చేరేవిధంగా కృషిచేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు.

చీపురుపల్లి పట్టణ పార్టీ నాయకులతో మాజీ ఎంపీ బెల్లాన సమీక్ష

విశాలాంధ్ర -చీపురుపల్లి: చీపురుపల్లిలో మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తన క్యాంప్ కార్యాలయంలి నందు గురువారం చీపురుపల్లి పట్టణ పార్టీ నాయకులు, ప్రజా ప్రతి నిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లో చీపురుపల్లి పట్టణం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఓట్లపై పట్టణ నాయకులు కార్యకర్తలతో సమీక్ష జరిపినట్టు సమాచారం. చీపురుపల్లి క్యాంప్ కార్యాలయంలో చీపురుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు, చీపురుపల్లి పట్టణ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో విజయనగరం మాజీ పార్లమెంట్ సభ్యులు బెల్లానా చంద్రశేఖర్ తో పాటు మంగళగిరి సుధారాణి పట్టణానికి చెందిన వార్డు మెంబర్లు పట్టణంలో గల బూత్ కన్వీనర్లు బూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెరుమాలి రైతు భరోసా కేంద్రం వద్ద వరి విత్తనాలు, ఎరువులు పంపిణీ

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో గురువారం పెరుమాలి రైతు భరోసా కేంద్రం వద్ద వరి విత్తనాలు మరియు ఎరువులు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ ప్రతినిధి అప్పలరాజు, గ్రామ సర్పంచ్ ప్రతినిధి అప్పచ్చరాజు, అగ్రికల్చర్ ఆఫీసర్ మధు గ్రామ పెద్దలు రైతులు ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు అని రైతు భరోసా సిబ్బంది మధు తెలిపారు.

రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టుని తొలగించాలి

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో కూనాయివలస గ్రామ సమీపంలో పెట్రోల్ బంక్ దగ్గరలో ఒక చెట్టు ఇటీవల వర్షం పడినప్పుడు సుమారు వారం రోజులు కింద నుంచి ఈ చెట్టు రోడ్డుకు సకానికి ఉన్న చెట్టును ఆర్ ఏం బి అధికారులు ఇటువైపు చూడకుండా, చెట్టు ను తొలగించకుండా ఉండడం వలన వాహనదారులకు ప్రమాదకరంగా మారుతుందని పలువురు వాహనదారులు అంటున్నారు. రాత్రి వేళల్లో అతివేగంగా వాహనాలు జైపూర్, బరంపూర్ వెళ్లే వరిస్సా బస్సులు అలాగే బొబ్బిలి సమీపంలో పారాది బ్రిడ్జి ఇటీవల వర్షానికి కుంగిపోవడం వల్ల లారీలు ఇదే రోడ్డున తెర్లాం మీద నుంచి రామభద్రపురం జంక్షన్ చేరుకునేందుకు, ఇతర రాష్ట్రాల లగేజీ లారీలు ఇటు వైపే ఈ జాతీయ రహదారి మీదగె వెళ్తున్నాయి అని, యాక్సిడెంట్ అయ్యే ప్రమాదం ఉందని, వెంటనే ఆర్ఎంబి అధికారులు ఈ విషయంపై దృష్టిపెట్టి చెట్టును తొలగించినట్లు అయితే వాహనదారులకు ప్రమాదం తప్పే అవకాశం ఉందని వాహనదారులు కోరుకుంటున్నారు.

మద్యం బాటిళ్లను ధ్వంసం చేసిన పోలీసులు

విశాలాంధ్ర-పూసపాటిరేగ : మండలంలో ఏడు కేసుల్లో పట్టుబడిన 143 మద్యం సీసాలను జిల్లా ఎస్పీ ఆదేశానుసారం. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ దొండపాటి విజయగణపతి రాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు.

పినపెంకీ శ్మశాన వాటికకు కు స్థలం కేటాయించాలి

పంచాయతీ అనుసంధాన గ్రామ ప్రజల విజ్ఞప్తి

విశాలాంధ్ర-బాడంగి: గదభవలసలో 30 సంవత్సరాల నుండి జీవనం కొనసాగిస్తున్నామని తమకు అప్పుడున్న శ్మశాన వాటిక నది తీవ్రతకు కొట్టుకుపోయిందని, తమకు ప్రత్యామ్నాయం చూపాలని పెదపెంకి గ్రామ ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. తర్వాత మా గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారికి దహన కార్యక్రమాలు చేయడానికి స్థలం లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోతున్నారు. అయితే గ్రామానికి దగ్గర్లో ప్రభుత్వ స్థలం ఉందని, ఆ ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకొని ప్రభుత్వ భూముల్లో మోటర్లు వేసుకొని వ్యవసాయం చేసుకుంటున్నారని, దానిని తమకు కేటా యించాలని వారు కొరుతున్నారు. ప్రభుత్వ భూములు ఉన్న మోటర్ ను తొలగించి మాకు ఆ ప్రభుత్వం భూమిని మా గ్రామ శ్మశాన వాటికకు ఇవ్వాలని వారు అధికారులను, ప్రజా ప్రతినిదులు కొరుతున్నారు.

పాఠశాలకు ఎంఈఓ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-వేపాడ : 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో మండలంలోని జాకేరు, వేపాడ కేజీబీవీ, కుమ్మపల్లి పంచాయతీలోగల దోగ్గపేట పైలకొంపలలో గల పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి పి.బాల భాస్కరరావు సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా జాకెరు పాఠశాలను సందర్శించి 3వ తరగతి విద్యార్థులను తెలుగు ఇంగ్లీష్, డిక్షనరీ లోని వైల్డ్ అనిమల్స్ 4వ తరగతి ఇంగ్లీష్ త్రీ బటర్ఫ్లైస్ పాఠాలను చదివించారు. అలాగే బక్కునాయుదు పేటలో గల కేజీబీవీ పాఠశాల సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందించారు. అనంతరం వంటగది పరిసరాలను వండిన వంటలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే నీలకంఠ రాజపురం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోగల దోగ్గపేట పైల కొంపలలో గల పాఠశాలలను సంద ర్శించి మధ్యాహ్న భోజన ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ అధ్యక్షుని కి శుభాకాంక్షలు

టీడీపీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు

విశాలాంధ్ర-డెంకాడ: తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నూతనంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు యాదవ్ నియమించిన తర్వాత డెంకాడ మాజీ ఎంపీపీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు విశాఖపట్నంలోని తన స్వగృహానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలియజేశారు.

గ్రామాల్లో మొదలైన విభేదాలు

విశాలాంధ్ర -జామి: ఎన్నికలు ముగిసి నెలరోజులు గడవక ముందే మండలంలోని పలు గ్రామాలలో వైసీపీ, టీడీపీల మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు మొదలవుతున్నాయి. వాగ్వాదాల వరకు వచ్చిన ఈవివాదం కాస్తా తీవ్ర రూపం దాల్చి ఘర్షణకు దారితీస్తాయోమోనని ప్రజలు భయాందోళణ చెందుతున్నారు. ఈ వివాదాలకు ప్రస్తుతం గ్రామాలలో జరుగుతున్న విత్తనాల పంపిణీ వేదికగా మారుతున్నాయి. కొద్ది రోజుల క్రితం చింతాడ గ్రామంలో సర్పంచ్‌ను కాదని, గ్రామంలోని టీడీపీ నేతలను విత్తనాల పంపిణీకి ఆహ్వానించారని సర్పంచ్ అప్పాన సుబ్రహ్మణ్యం మండల సమావేశంలో లేవనెత్తారు. దీంతో గ్రామంలో రెండు పార్టీల మధ్య విభేదాలు మొదలయ్యాయి. ఇక తాజాగా వివాదస్పద రామయ్యపాలెంలో గురువారం విత్తన పంపిణీ వాగ్వాదానికి కారణమయింది. గ్రామ సర్పంచ్ భర్త పాటూరు చిన సత్యం, టీడీపీ మహిళా నాయకురాలు మాకిరెడ్డి శ్రీలక్ష్మిల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇలాగే అన్ని గ్రామాలలో రెండుపార్టీల మధ్య విభేదాలు నివురు గప్పిన నిప్పులా ఉన్నాయి. ఏక్షణాన ఏగ్రామంలో వివాదాలు జరుగుతాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

రామయ్యపాలెంలో విత్తనాల పంపిణీ పాల్గొన్న నేతలు

నగరపాలకవర్గ సాధారణ సమావేశాల అజెండాలపై చర్చ

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: విజయనగరం నగరపాలక సంస్థ పాలక వర్గ సాధారణ సమావేశం ఈ నెల 22 న నిర్వహిస్తున్న సందర్భంగా విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సూచనల మేరకు గురువారం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో కార్పొరేటర్ కర్రోతు రాధామణి అధ్వర్యంలో సమావేశమై ఎజెండాలో అంశాలు ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ సమావేశం లో కార్పొరేటర్లు ద్వాదశి సుమతి, వజ్రపు సత్యగౌరి, కో ఆప్షన్ సభ్యులు ముద్దాడ రమణి పాల్గొన్నారు.

యోగ వల్ల పలు ఉపయోగాలు

విశాలాంధ్ర-బాడంగి: మండలం పాల్తేరు గ్రామ శివాలయం లో అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా బొబ్బిలి బ్రహ్మాకుమారీస్ ఇంచార్జి సిస్టర్ బి.కె.రాజేశ్వరి గ్రామంలో మహిళకు యోగ విశేషత, ఉపయోగం గురించి గురువారం తెలియచేసారు. యోగవలనే కలిగే ఉపయోగాలు వారికి తెలియ చేసారు.విశ్రాంతి వ్యవసాయాధికారి గొవింద రావు.తోపాటు పాల్తేరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దళితులపై వివక్ష తగదు

అఖిలభారత మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తలి గౌరీ నాయుడు

విశాలాంధ్ర-వేపాడ: రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ దళితులపై నేటికీ వివక్షను కొనసాగిస్తూనే ఉన్నారని అఖిలభారత మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తలి గౌరీ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. వేపాడ మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన వయోవృద్ధురాలైన మారడబూడి సింహాచలం తన ఇంటి ఆవరణ ఆనుకున్న ఉన్న స్థలం వివాదంపై తనను కలిసి ఆవేదన వ్యక్తం చేసిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన కొంతమంది బీసీ కులస్తులు తన ఇంటి స్థలాన్ని కబ్జా చేసి తన ఇంటి గుమ్మం ముందు చెత్త చెదారాలను వేస్తున్నారని వాటివలన అనారోగ్యం బారిన పడుతున్నామని సింహాచలం అడుగగా ఆమెను దుర్భాషలాడుతూ కులం పేరుతో దూషిస్తూ కొంతమంది బిసి కులానికి చెందినవారు విచక్షణారహితంగా ప్రవర్తించారని ఆమె మానవహక్కుల సంఘాన్ని ఆశ్రయించిందని అన్నారు. సింహాచలంపై జరుగుతున్న అన్యాయాలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసిన పోలీస్ ఉన్నత అధికారులు సింహాచలంపై జరుగుతున్న అకృత్యాలుపై తక్షణ చర్యలు తీసుకుని ఆ స్థలాన్ని ఆమెకి అప్పగించేలా చర్యలు చేపట్టాలని దళితుల విషయంలో గతంలో అట్రాసిటీ డిఎస్పి దళితులకు జరిపిన విచారణలో ఎంతోమంది దళితులకు న్యాయం జరిగిందని అదేవిధంగా ఈ విషయమై సంబంధిత డీఎస్పీని కలసి విచారణ చేసే దిశగా చర్యలు చేపట్టాలని కోరామని ఆయన తెలిపారు.

రైతులకు సాగునీరు అందించేందుకు ఇరిగేషన్ శాఖలో పూర్తిస్థాయిలో సిబ్బందిని నియామకం చేయాలి

విశాలాంధ్ర-బొబ్బిలి: నియోజకవర్గంలో సాగునీటి వనరులు ఉన్నప్పటికీ పాలకులు నిర్లక్ష్యంతో రైతులకు సాగునీరు అందడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శంకరరావు అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజక వర్గంలో రైతులకు పుష్కలంగా సాగునీరు అందించే పరిస్థితి ఉన్నప్పటికీ నిధులు కేటాయించకపోవడం వలన రైతులకు సాగునీరు అందడం లేదన్నారు. విఆర్ఎస్ కాలువ నిర్వహణకు లష్కర్లు లేకపోవడంతో రైతులకు సక్రమంగా సాగునీరు అందడం లేదన్నారు. విఆర్ఎస్ కాలువలు నిర్వహణకు 80మంది ఉండాల్సి ఉన్నప్పటికీ 8మంది మాత్రమే ఉన్నారన్నారు. విఆర్ఎస్ నీరు గ్రోత్ సెంటర్ వద్ద ఉన్న స్వామివారి చెరువుకు నీరు ఇచ్చి మిని రిజర్వాయర్ గా మార్చాలని డిమాండ్ చేశారు. కంచరగెడ్డ, చిత్రకోట బొడ్డవలస, పారాది ఆనకట్టు, వెంగలరాయసాగర్ ప్రాజెక్టు కాలువలకు రూ.10కోట్లు నిధులు కేటాయిస్తే 10వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చునన్నారు. నైరుతి రుతుపవనాలు వచ్చి రెండు వారాలు కావస్తున్నా వర్షాలు కురవకపోవడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పారాది ఆనకట్టు పాడైపోవడంతో వేగవతి నది నుంచి వచ్చే నీరు ఆనకట్టు ద్వారా చెరువులకు నీరు వెళ్లకపోవడం వలనే నది ఉధృతంగా ప్రవహించి కాజ్ వే కొట్టుకుపోయిందన్నారు. రైతులకు సక్రమంగా సాగునీరు ఇచ్చి రైతులకు మేలు చేయాలన్నారు. డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ఉన్న బొబ్బిలి, రామభద్రపురం, బాడంగి, తెర్లాం మండలాల్లో పెద్ద చెరువులు ఉన్నప్పటికీ సాగునీరు వుండకపోవడం వలన రైతులకు సాగునీరు అందడం లేదన్నారు. చెక్ డ్యాంలు, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా చెరువులకు సాగునీరు అందించి రైతులకు మేలు చేయాలన్నారు. రైతులకు సాగునీరు ఇవ్వాలని సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.గోపాలం, నాయకులు యు.భూషణం, రెడ్డి త్రినాధ తదితరులు ఉన్నారు.

పాముకాటుకు వివాహిత మృతి

విశాలాంధ్ర-గుర్ల: నడుపూరు గ్రామానికి చెందిన మృతురాలు కుర్రోతు కళావతి (39) నడుపూరు గ్రామం సమీపంలో ఉన్న పొలాలలో పశువులకు గడ్డి కోయుటకుగాను వెళ్లి,గడ్డి కోసి తిరిగి వస్తుండగా ఏదో గుర్తు తెలియని విషా పాము ఆమె కుడి కాలుకు కాటు వేయడంతో ఆమె గట్టిగా కేకలు వేయగా ప్రక్క పొలం లో వున్న వారి కుటుంబసభ్యులు చూసి ఆమె భర్త కు తెలియ పరచ్చగా,ఆటో లో విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతురాలు భర్త అయిన అక్కునాయుడు ఫిర్యాది ఇవ్వగా ఎస్సై భాస్కరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

22న అభయాంజనేయ 5వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని వీలుపర్తి గ్రామంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ 5వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు గోకాడ నాగభూషణం, అచ్చంనాయుడు, ప్రసాద్, రవిలు తెలిపారు. ఈ సందర్భంగా అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుండి స్వామి వారి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించడం జరుగుతుందని కావున భక్తులు అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వీధికుక్కల దాడిలో చిన్నారులకు గాయాలు

విశాలాంధ్ర-రాజాం: రాజాం పట్టణంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. బయటకు వెళ్లాలంటేనే వృద్ధులు, పిల్లలు జంకుతున్నారు. గురువారం కాలేపు వీధిలో వీధి కుక్కల దాడిలో పలువురు చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. నిత్యం ఇదే పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి కుక్కల నివారణకు అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

విశ్వవిఖ్యాత నటసార్వభౌముడి విగ్రహ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గరివిడి: మండలంలో గల కోడూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా చీపురుపల్లి నియోజక వర్గం శాసనసభ్యులు ఎన్డీఏ కూటమి అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు తనయుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామ్ మల్లిక్ నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం గుండె చప్పుడు అన్న నందమూరి తారక రామారావు అని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళుగా తెలుగుదేశం పార్టీని స్థాపించి నా 9 నెలలకే ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా అయ్యారు. ప్రతి పేదవాడికి కూడు గూడు గుడ్డ ఉండాలని ధ్యేయంతో చైతన్య రథం ఎక్కి చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా అనే నినాదంతో ప్రజల మధ్య ఉండే వారు, ఈ సందర్భంగా ఆయన్ని గుర్తు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని కొని యాడారు. కార్యక్రమంలో పైల బలరాం, సారేపాక సురేష్ మీసాల రాజి నాయుడు, ఆడప సూర్యనారాయణ యాలకల చిన్న వెంకి నాయుడు బలగం వెంకట్రావు మీసాల ప్రసాద్ టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

తహాశీల్దార్ కార్యాలయం లో ఘనంగా రెవిన్యూ డే వేడుకలు

విశాలాంధ్ర-బొబ్బిలి: స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ తినాధ నాయుడు, ఎన్నికల ఉప తహాశీల్దార్ రెడ్డి సాయి కృష్ణ కూమార్ , హెచ్డి చిన్నారావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో ఘనంగా రెవిన్యూ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. రెవెన్యూ డే కేకులు కట్ చేశారు. అనంతరం ఇన్స్పెక్టర్ కార్యాలయంలో రెవిన్యూ డే సందర్భంగా పలు గ్రామాలకు చెందిన రైతులు మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి సేవలు గుర్తింపుగా ప్రత్యేకంగా అభినందించారు.

సవర భాషా వాలంటీర్లని కొనసాగించుటకు కృషి

పడాల భూదేవి

విశాలాంధ్ర-సీతంపేట : టీడీపీ కార్యాలయంలో పాలకొండ నియోజకవర్గం ఇంచార్జ్ భూదేవి కలసిన భాషా వాలంటీర్లు. గత 20 ఏళ్లుగా అనగా 2003 నుండి ఐటీడీఎ పరిధిలో 155 మంది సవర భాషా వాలంటీర్లు గావివిధ పాఠశాలల్లో పనిచేశామని, అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం మా గిరిజన గ్రామాల్లో పాఠశాలల్లో సవర భాషలోనే బోధన జరిగే విధంగా మాతృభాష వాలంటీర్లు ని నియమించిందని అలాగే 3000/ రూపాయలు గౌరవవేతనం నుండి 5000/ రూపాయలకు పెంచిందని, కానీ ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చి మమ్మల్ని విధులనుండి తొలగించారని తమకు న్యాయం చేయాలని ఇంచార్జ్ భూదేవి ఎదుట వాపోయారు. అలాగే 2024-25విద్యా సంవత్సరానికి రెన్యూవల్ చేసి కొనసాగించాలని, గౌరవవేతనం పెంచాలని మెమోరాండం ఇచ్చి కోరారు. టీడీపీ ఇంచార్జ్ భూదేవి మాట్లాడుతూ మాతృభాష వాలంటీర్లు సమస్యను గిరిజనమంత్రి వద్దకి, విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకుపోయి సమస్య పరిస్కారం చేసే దిశగా కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు సవర ఆనంద రావు, సవర డోంబు, అరిక నాగభూషన్, ఎ.రాణి, లక్ష్మి, సుహాసిని, పి. సుందరరావు, బి. శివ, ఎ. బసవరాజు, సవర ఎల్లంగు, సవర అనిల్ కుమార్, సవర శివశంకర్, సవర క్రిష్ణ పాల్గొన్నారు.



మొక్కల పెంపకంపై కమిషనర్ రామప్పల నాయుడు ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర -రాజాం: రాజాం మున్సిపల్ కమీషనర్ జె. రామప్పల నాయుడు గురువారం మెంతిపేట ఎస్సి కోలనీ, అమ్మవారి కోలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. పారిశుధ్య పనులు పరిశీలించారు. మురుగునీరు మెయిన్ డ్రైన్ల లోకి మళ్లింపు జరిగే విధంగా కాల్వలు పూర్తిస్థాయిలో ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే మరమ్మతు పనులు చేపట్టాలని, పూడికలు తీయించాలని అధికారులకు సూచించారు. కమీషనర్ తోపాటు ఏఈ భాగ్యలక్ష్మి, శానిటరీ సూపర్వైజర్ నాయుడు, సానిటరీ సెక్రటరీ భాను, సిబ్బంది పాల్గొన్నారు.

రేగిడి ఎస్ఐ కి ఎస్పి అభినందనలు

విశాలాంధ్ర -రేగిడి: రేగిడి ఆమదాల వలస మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించినందుకు జిల్లా ఎస్పి ఎం.దీపిక రేగిడి ఎస్ఐ శ్రీనివాసరావు ను అభినందించారు. ఈ మేరకు ఆమె ప్రశంసాపత్రం అందజేస్తూ, ఎన్నికలు చక్కగా నిర్వహించారంటూ శుభాకాంక్షలు తెలిపారు.